**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.17-09-2021.**

# <u>ఎం.పి.టి.సి. మరియు జడ్.పి.టి.సి. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఏర్పాట్లు</u>

## *ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఆటంకాలు కలిగించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు ది.08.04.2021వ తేదీన 8 మండలాల్లో ఎం.పి.టి.సి.లకు మరియు జడ్.పి.టి.సి.లకు సంబంధించి ఎన్నికలు జరగగా, వాటికి సంబంధించిన బ్యాలెట్ బాక్సులను **సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాంటిస్సోరి మహిళా కళాశాల నందు, ఉయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీనందు, గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ జోన్స్ హై స్కూల్ నందు, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని నోవా ఇంజనీరింగ్ కళాశాల నందు మరియు కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ మేరీస్ హై స్కూల్ నందు** పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

ది.19.09.2021వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమగును. ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతున్న సందర్భంగా ఎటువంటి ఆటంకాలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా సాగేందుకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఓట్ల లెక్కింపు నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా లెక్కింపు నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఓట్ల లెక్కింపు జరుగబోవు కేంద్రాల వద్ద మరియు నగరంలో ది.19.09.2021వ తేదిన ***<u>'144వ సి.ఆర్.పి.సి. సెక్షన్'</u>*** అమలులో ఉంటుంది. 144వ సెక్షన్‌ను అనుసరించి ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, యితర మారణాయుధాలు ధరించి తిరగరాదు. అలాగే ***<u>సెక్షన్-30', 1861</u>*** పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు మరియు వారి అనుచరులు ఎవరూ కూడా విజయోత్సవ సభలు గానీ, ఊరేగింపులు గానీ బాణాసంచా కాల్చుట గానీ చేయకూడదు. ఓటమి చెందిన అభ్యర్థులను గురించి గానీ, వారి అనుచరులను గురించి గానీ, మరియు పార్టీల గురించి గానీ ఎట్టి కామెంట్స్ చేయరాదు. ఇందుకు భిన్నంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును.

- ⇨ ఏప్రిల్ 8వ తేదీన జరిగిన 8 మండలాల్లో ఎం.పి.టి.సి.లకు మరియు జడ్.పి.టి.సి.లకు సంబంధించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించిన నగర ప్రజలకు, వివిధ పార్టీల అభ్యర్థులకు, రాజకీయ నాయకులకు విజయవాడ పోలీస్ తరపున ధన్యవాదాలు.

- ⇨ ది.19.09.2021వ తేదీన జరగబోయే కౌంటింగ్ సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాంటిస్సోరి మహిళా కళాశాల నందు, ఉయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీనందు, గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ జోన్స్ హై స్కూల్ నందు, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని నోవా ఇంజనీరింగ్ కళాశాల నందు మరియు కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ మేరీస్ హై స్కూల్ నందు గల స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయగా, కౌంటింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నది.

- ⇨ కౌంటింగ్ సందర్భంగా ఐదు కేంద్రాల వద్ద నాలుగు అంచెల బందోబస్తుకు ఏ.సి.పి.లు-**10** మంది, ఇన్‌స్పెక్టర్లు-**10** మంది, ఎస్.ఐ.లు-**52** మంది, ఏ.ఎస్.ఐ/హెడ్‌కానిస్టేబుళ్లు-**143** మంది, పోలీస్ కానిస్టేబుళ్ళు-**302** మంది, హోంగార్డులు-**108** మంది, అలాగే సిటీ సాయుధ రిజర్వ్ పోలీసు బలగాలు-**80,** సి.ఎస్.డబ్ల్యూ (సిటీ సెక్యూరిటీ వింగ్)బలగాలు-**68** మంది మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది-**84** మందితో కలిపి **<u>మొత్తం-857</u>** మందితో ఏర్పాటు చేయడం జరిగింది.

***(మిగతా 2వ పేజీలో ...)***

➯ కౌంటింగ్ సందర్భంగా విజయవాడ నగరంలో అత్యంత సమస్యాత్మక ప్రాంతాలలో పికెట్స్ మరియు రక్షక్‌లు, స్పెషల్ మొబైల్స్ మరియు బ్లూకోల్ట్స్‌తో పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

➯ సెక్షన్ 144 సి.ఆర్.పి.సి మరియు 30 పోలీస్ యాక్ట్‌లు అమలులో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ఊరేగింపులు మరియు ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదు, ది. 18.09.2021వ తేదీన సాయంత్రం నుండి బార్‌లు మరియు వైన్ షాపులు మూసివేయడం జరుగుతుది.

➯ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

➯ కౌంటింగ్ రోజున ఎన్నికలలో పోటిచేసిన అభ్యర్థులను, వారి కౌంటింగ్ ఏజెంట్లను, కౌటింగ్ సిబ్బందిని, అధికారులను మరియు పోలీస్ సిబ్బందిని మాత్రమే ఆయా కౌటింగ్ కేంద్రం ప్రధాన ద్వారం నుండి అనుమతించడం జరుగుతుంది. ప్రజలు నలుగురు అంతకుమించి ఎక్కువ మంది ఆయా కౌటింగ్ కేంద్రాల చుట్టుప్రక్కల గుమిగూడరాదు.

➯ ఓట్ల లెక్కింపు కేంద్రంలోనికి అభ్యర్థులుగాని, వారి ఏజెంట్లుగారి సెల్‌ఫోన్‌లు, లైటర్‌లు, అగ్గిపెట్టెలు, లిక్విడ్ గల సీసాలు, సంచులు వగైరా అనుమతించబడవు, ఒక వేళ ఎవరైనా తీసుకుని వచ్చిన వారు గేటు బయట కౌంటర్‌లో డిపాజిట్ చేయవలెను.

**<u>ఓట్ల లెక్కింపు సందర్భంగా పార్టీ అభ్యర్థులు వారి కౌంటింగ్ ఏజెంట్‌లు మరియు చీఫ్ కౌంటింగ్ ఏజెంట్‌లకు నియమావళి:</u>**

➯ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు మరియు వారి కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాలులోనికి ప్రవేశించడానికి తప్పనిసరిగా అదనపు జిల్లా ఎన్నికల అధికారి గారిచే జారీ చేయబడిన పాస్‌లు కలిగిఉండాలి. పాస్‌లు లేని వారిని లోనికి అనుమతించబడరు.

➯ ఆయా డివిజన్ లేదా వార్డులకు సంబంధించి ఫలితం ప్రకటించిన అనంతరం గెలుపొందిన అభ్యర్థులు ధృవీకరణ పత్రం సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద నుండి పొంది కౌంటింగ్ కేంద్రం నుండి వెళ్ళిపోవలెను.

➯ ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వచ్చే అభ్యర్థులు మరియు వారి కౌంటింగ్ ఏజెంట్లు అగ్గిపెట్టెలు, లైటర్‌లు, సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు, సంచులు, వాటర్ బాటిళ్ళు మరియు తినుబండారాలను ఓట్ల లెక్కింపు కేంద్రాలలోనికి తీసుకురాకూడదు.

➯ ఓట్ల లెక్కింపు కేంద్రానికి సెల్‌ఫోన్ తీసుకుని వచ్చిన యెడల అక్కడ ఏర్పాటు చేయబడిన సెల్ ఫోన్ డిపాజిట్ పాయింట్ వద్ద డిపాజిట్ చేసి, తగిన రశీదు పొందవలెను.

➯ పార్టీ అభ్యర్థులు గానీ మరియు వారి కౌంటింగ్ ఏజెంట్లు గానీ కౌంటింగ్ అధికారి మైకులో డివిజన్‌ల వారీగా పిలిచినప్పుడు మాత్రమే కౌంటింగ్ హాల్‌లోనికి వెళ్ళవలెను.

➯ ఓట్ల లెక్కింపు కేంద్రాలలోకి ప్రవేశించిన అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్లు ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, సక్రమంగా జరిగే విధంగా అధికారులకు సహకరించాలి.

*(మిగతా 3వ పేజీలో ...)*

- ➪ కౌంటింగ్ పాస్ లేని వ్యక్తులను ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్దకు అనుమతించబడరు.

- ➪ ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఒక పార్టీకి సంబంధించిన కార్యకర్తలు గానీ, ఇతర వ్యక్తులు గానీ ఇతర పార్టీల వారిని గానీ కించపరిచే విధంగా వ్యవహరించరాదు. అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయి.

- ➪ ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా నిలబడరాదు మరియు బాణాసంచా కాల్చరాదు. అభ్యర్థులు గానీ, పార్టీ అభిమానులు గానీ, పార్టీ కార్యకర్తలు గానీ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా వారి వారి నివాసములకు వెళ్ళిపోవలెను.

- ➪ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు మరియు వారి కౌంటింగ్ ఏజెంట్లు మరియు వివిధ పార్టీల నాయకులు ట్రాఫిక్ ఆంక్షలకు లోబడి వారి వాహనములను నిర్ధేశించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి.

- ➪ కోవిడ్-19 దృష్ట్యా ప్రతి ఒక్కరు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చిన మార్గ దర్శకాలను విధిగా పాటించవలెను.

- ➪ కోవిడ్-19 దృష్ట్యా ప్రతి ఒక్కరు మాస్కులు, శానిటైజర్‌లు, చేతి గ్లౌజ్‌లు ధరిస్తూ మరియు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ సోషల్ డిస్టెన్స్ పాటించాలి.

***పార్కింగ్:***

- ➪ వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్లు మరియు చీఫ్ కౌంటింగ్ ఏజెంట్‌లు తమ వాహనాలను నిర్ధేశించిన పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్క్ చేసుకోవలెను.

- ➪ కౌంటింగ్ సిబ్బంది తమ వాహనాలను కౌటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్క్ చేసుకోవలెను.

కావున పైన పేర్కొన్న నియమ నిబంధనలు పాటిస్తూ, ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్లు మరియు చీఫ్ కౌంటింగ్ ఏజెంట్‌లు పోలీస్ శాఖకు సహకరించవలెను.

--xx--

**పోలీస్ కమీషనర్**
**విజయవాడ సిటీ.**